# దైవోపహతుడు

రచన: శ్రీ తుమ్మిశెట్టి రామారావు

యథావిధంగానే రాము, భాస్కర్ సముద్రతీరానికి వచ్చారు. 'బీచ్' జనసమూహంగావుంది. అక్కడక్కడ ప్రేమికులు సంభాషణాంతరంగాల్లో మునిగి తేలుతున్నారు. కేరింతలు, కేకలు వినబడుతున్నాయి. రాము, భాస్కర్ నిర్మానుష్యంగా వున్నచోటికివచ్చి కూర్చున్నారు. అలలవైపు చూస్తున్నారు.

'ఏరా! రామూ సరళను నీవు గాఢంగా ప్రేమిస్తున్నావట, నిజమేనా?' భాస్కర్ ప్రశ్నించాడు. భాస్కర్ ఇలా అడగడంలో ఆశ్చర్యమేమీ లేదు. ఎందువల్లనంటే స్నేహితులిరువురిమధ్య రహస్యాలకు తావే లేదు. అవునన్నట్టు అంగీకారాన్ని సూచించాడు రాము.

భాస్కర్ అయోమయంలో పడిపోయాడు. ఎందుచేతనంటే, రాము అసలు కన్నెపిల్లలవైపు కన్నెత్తి చూడడు. ఈ మూడేళ్ల సహచర్యంలోను, రాము సంగతంతా తనకు తెలును. కాని రాము సరళల ప్రేమ కలాపంమాత్రం ఇంతవరకు తనకు తెలియదు. ఐదు నిముషాల పాటు ఇద్దరిమధ్యా ప్రశాంతత తాండవించింది.

మళ్ళీ భాస్కరే అందుకున్నాడు. 'చూడు రాము, మీవివాహాన్ని సరళతండ్రి సుతరాము ఒప్పుకోడు. ఒకే వూరివాడనగు నాకు అతనిగురించి తెలియందేమీ లేదు. పంతాలు, పట్టింపులుగల మనిషి. పైగా కులాంతర వివాహాన్ని అంగీకరించడు. ఏమంటావ్ అన్నట్లు రామూ వంక చూశాడు భాస్కర్.

ఏమోరా భాస్కర్! 'సరళమాత్రం నన్ను దైవంలా చూస్తూవుంది. తన ప్రాణప్రియునిగా ఆరాధిస్తానంది. తన అభిప్రాయానికి అడ్డుచెప్పేవారెవరూ లేరంది. వాళ్లనాన్నను మా పెళ్ళికి ఒప్పిస్తానంది. నన్నువిడచి క్షణంకూడ బ్రతకలేనని చెప్పిందిరా' అన్నాడు రాము.

కొంతసేపు మౌనంగా ఊరుకొని, 'భాస్కర్ నాకేదైనా ఐడియా చెప్పరా! నన్నేం జేయమంటావో చెప్పు' అన్నాడు రాము. ఆమాటలకు భాస్కర్ చిరునవ్వు నవ్వుకున్నాడు.

చివరకి ఇలా అన్నాడు. 'ఏం తెలియనివాడివి, ఎందుకీ ప్రేమాయణంలో పడ్డావురా?'

సరేలే. సరళ నిన్ను మనసారా ప్రేమిస్తున్నది గదా? ఎలా జరిగేది, అలా జరక్క తప్పదు. 'మేరేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్' అని వేదాంతిలా చెప్పేడు భాస్కర్.

బాలభానుడు వుదయాద్రికేగాడు. సంధ్య చీకటులు ముసురుతున్నాయి. 'బీచి'లో జనం పల్చబడ్డారు. 'ఇక రూంకి వెళదామా? రామూ!' అన్నాడు భాస్కర్. అప్పటిదాకా రాము ఈలోకంలో లేడు. సరే నన్నాడు రాము. ఇద్దరూ, రూంకి బయలుదేరారు.

ఆరాత్రి రాముకి ఏమీ చదవ బుద్ధి కాలేదు. పెందిలాడే భోంచేసి పక్కేక్కేసాడు. భాస్కర్ మాత్రం తన కార్యక్రమం కొనసాగించి పదింటికి ముగించి పడుకున్నాడు. ఉదయం నాల్గింటికి లేచాడు భాస్కర్. రాముని లేపుదామనుకొన్నాడు. రాము ముసుగుతన్ని పడుకోడంచూసి లేవ బుద్ధి కాలేదు తనకు. భాస్కర్ దినచర్య ప్రారంభించాడు.

'టెలిగ్రాం' అన్న పోస్టుమేన్ కేకతో భాస్కర్ బయటకు వచ్చాడు. అది రామూకివచ్చిన టెలిగ్రామే. భాస్కర్ విప్పిచదివాడు. అందులో ఇలావుంది. 'ఫాదర్ సీరియస్ స్టార్ట్ రాము ఇమిడీయట్లీ.'

రామూకి నెత్తిమీద పిడుగుపడినట్లయింది. నిద్రమత్తు వదలిపోయింది. కర్తవ్యం గోచరించక తెల్లబోయి చూస్తున్నాడు. ఏరా? రామూ ఇంకా అలా కూర్చు

---

కూర్చుచేసేందుకు ఎవరికి వోపిక లేకపోయింది. ముసిలోడి మలమూత్రాలను పరిశుభ్రంచేసేంత సేవా పిపాస ఎవరికిలేదు.

ముసిలోడు మగత నిద్దురలో వలె ఏవేవో కూస్తూంటాడు. ఒకేవేపు వత్తిగిలి పడుకోలేడు ఐయిదు నిముషాలకోసారి పడుకోబెట్టాలి. ఆకలికి అంబలో, పాలో తాగించాలి. ఇంతచేసె వోపిక, చేయాలనేధ్యాస, చేసేందుకు వాళ్ళకు వ్యవధి చిక్కేదికాదు. చిక్కిన యీ ముసలి పీనుగతో యేగుతూ కూర్చుంటే వాళ్ళ పనులు జరగవు. అందువల్ల లాభించేదేదో ముందే లాక్కున్నారు. ఇక వాళ్ళకి ముసిలోడితో నిమిత్తంలేదు.

ముసిలోడు ముపిరే యీగలతో మూగనోయిన మాటలతో, మురికి కూపంలో ఆదరణకు అప్యాయతకు నోచుకోలేక బాదగా మూలుతున్నాడు. అయినా ముసిలోడి హృదయంలో తన్నాదరించేవాళ్లు, ఆదుకొని అప్యాయతగా చూసే వాళ్లు చాలామందే వున్నారు. తన కొడుకులు తన్నెంతో ప్రేమిస్తున్నారనే ఆశ మాత్రం లేకపోలేదు. ఆ తృప్తే ముసిలోడ్ని యిన్నాళ్లు జీవింపజేసింది.

* * * *

శ్రావణ మేఘం ఘర్జించింది. తళుక్కుమని మెరపు మేఘాలమాటు దాగిపోయింది. ముసిలోడి చలిబాధ మరి ఎక్కువైంది. బాధగా మూల్గుతున్న స్వరము గభాల్న ఆగిపోయింది. చిరుగులుపడ్డ దుప్పటి వెలవెలబోయింది. చిరుదివ్వె కొలుగుతీసింది.

న్నావు. వెంటనే బయలుదేరు. ట్రయిన్‌కి వేళయింది. సరళకీసంగతి నే చెపుతాలే అంటూ భాస్కర్ రామూకి సూటుకేసు సర్ది అందించాడు.

రామూని ట్రయినెక్కించి ఇంటిముఖం పట్టాడు భాస్కర్. పాపం రామూ తండ్రికి ఎలా వుంటుందో, రాము అమాయకుడు వాడిని ఆ దేవుడే రక్షించుగాక అని మనస్సులో ప్రార్థించాడు.

ట్రయిన్ దిగి రాము సరాసరి ఇంటికి వచ్చాడు. తండ్రి మృత్యుముఖంలో వున్నాడు. చుట్టూ అప్పులవాళ్ళు యమభటుల్లా నిల్చున్నారు. తండ్రినిచూసి రాము బావురుమన్నాడు. తండ్రిముఖం కన్నీటిప్రవాహం ఐంది. కొడుక్కేదో చెప్పబోయాడు, మాట పెగిలిరాలేదు. చివరకు ఏవో పొడిమాటలన్నాడు. అవి తన ప్రాణంలాగే గాల్లో కొట్టుకుపోయాయి.

అప్పుచేసి నాన్న తన్ను ఎం. బి. బి. ఎస్. చదివించడంచేత, అప్పులవాళ్లు వున్న ఆస్తిని పంచుకుపోయారు. జరిగిందంతా తెల్పుతూ భాస్కర్‌కి లెటర్ రాసేడు. రిప్లయి వచ్చింది. అది భాస్కర్ రాసిందికాదు. సరళ తన సానుభూతి తెల్పుతూ రాసింది. చివరన తనకు పెండ్లి నిశ్చయించినారని, తన చదువు మధ్యలో ఆగిపోతుందని రాసింది. త్వరగా తన్ను కలుసుకోమని అడ్రసిచ్చింది.

రాము ఆర్థికస్తోమతి లేనివాడు కాబట్టి బయలుదేరడం లేటయింది. సరళను కలుసుకోవాలని ఆతృతతో ట్రయిన్ దిగి కాలినడకను బయలుదేరాడు. మార్గంలో అక్కడక్కడ చీకటిగావుంది. రెండు కార్లు రయ్యిమనివచ్చి 'ఢీ'కొన్నాయి. మధ్య రాము కెవ్వుమన్నాడు. చుట్టూ జనం మూగేరు. కొందరు సానుభూతివచనాలు పలికేరు, కొందరు డ్రైవర్లను దుయ్యబట్టేరు.

భాస్కర్ అటుగా ఎందుకో వచ్చేడు. జనం మూగిన చోటకువచ్చి చూసాడు. తనకు 'షాక్' తగిలినట్లయింది. రక్తపు మడుగులో రాముముఖం స్పష్టంగా కనిపించింది. అవునమ్మకంలేదు రామే యితడు. తన బెంచీమేటు, క్లాసుమేటు, ఆఖరుకు 'రూం' మేటయిన తన ప్రాణస్నేహితుడగు రామే ఈ నిర్భాగ్యుడు. తన కేమీ పాలుపోలేదు. దైవానికి రాముపై ఇంతకక్ష ఎందుకు. రామూ నూరేళ్లు యింతటితోనే నిండిపోవాలా? ఈ ప్రశ్నలకు సమాధానం దొరకలేదు. కాని తనకు దొరికిందల్లా, చిన్నతనంలో తాను చదువుకున్న నీతిపద్యం.

అది 'ధరఖల్వాటు డొకడు సూర్యకర సంతప్త ప్రధానాంగుడై........
దైవోపహతుడు పోవుకడకు పోవున్‌గదా యాపదల్
భాస్కర్ కళ్ళంట రెండు నెత్తురుచుక్కలు రాలాయి.

---

(6వ పేజీ తరువాయి)

కొనుక్కొచ్చా.' 'అదికాదు డాక్టరుగారూ! ఏదో ఆలస్యమైంది. ఇదిగో ఈ 20 రూపాయలు తీసుకోండి' డబ్బులు చూసేసరికి డాక్టరుగారు నిలబడియున్న నర్సయ్యను కూర్చోమని కుర్చీ చూపించాడు.

'ఇదిగో నర్సయ్యా నీభార్యకు చాలా రక్తహీనత వున్నది. ప్రొటీన్సు, విటమిన్సు వాడాలి. ఈరోజుల్లో మందులధరలు నీకు తెలుసాయే' నర్సయ్యదగ్గర కిరాయి పోను ఇంకా 8 రూపాయలున్నాయి, 'డాక్టరుగారు ఇప్పటికి ఇది తీసుకోండి' మళ్ళీ ఎల్లుండివస్తాను. 'సరే వెళ్ళిరండి'-డాక్టరు 25 రూపాయలు జేబులో పెట్టుకున్నాడు. నర్సయ్య భార్యనుచూచి మందలించి బయటపడ్డాడు. ఆకల రోగి ఎలావున్నాడో మాత్రం బందైంది ఇప్పుడైనా ఒక మంచి ఇంజక్షను ఇవ్వకపోతే-మూడే రూపాయలున్నాయి మాత్రం వచ్చేముందు సీసాకు కనీసం 5 రూపాయలు కావాలి. మందులకొట్టువాన్ని ఉద్దిర అడుగుదామని వెళ్ళాడు. 'అయ్యా స్వామి దయచేశారా, తమరిక 'తా' ఆ పది యిచ్చివెళ్ళండి' మందులకొట్టువాడు గట్టిగా అన్నాడు. 'ఈసారి ఈ ఒక్కసీసా యివ్వండి, అంతా ఎల్లుండి చెల్లిస్తాను' ఆ! మకదగ్గర అదంతా ఏమిలేదు. ఏడాదినుంచి యిదిగో, అదిగో...ఒరే రంగా జేబులో ఏమన్నా వున్నవేమో చూడరా?'

నర్సయ్యప్రాణం నిలువునపోయింది. తనే 3 రూ. తీసియిచ్చాడు. నర్సయ్య గ్రుడ్లలో నీల్లు తిరిగాయి. 'బస్ కిరాయిలేదు, ఎట్లా నడిచిపోవాలి. 10 మైళ్లు నడవాలి. రోగి ఏవిధంగా ఉన్నాడోనని బాదపడ్డాడు. కోడి కూసేసరికి ఊరి పొలిమేరకొచ్చాడు. ఊరిలో ఏడ్పు చప్పుడు వినిపిస్తుంది. నర్సయ్య నీరైపోయాడు. అయితే రోగి...రోగి...చచ్చిపోయాడన్న నర్సయ్య ఊరిబయట వాగులో ఇసుకలో తలపట్టుక కూలబడ్డాడు తెల్లటి నీళ్లలో చేపపిల్ల తళుక్కున మెరుస్తున్నాయి. దూరంగా నక్కలు అరుస్తున్నాయి. ఎక్కడో గుడ్లగూబ కూత వినిపించింది.

---

Edted and Published by A. N. Ragavachar, No. 6-B. Murugesamudali Street, Madras-1
Printed by R. Bakthavachalu Bharathamatha Press No. 39, Anderson St. Madras-1